ఉక్కు పరిరక్షణకు మేము సైతం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మేము సైతం అంటూ మహిళలు ఉక్కు పరిరక్షణకు మద్దతు పలికారు. ఉక్కు నగరంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఉక్కు మహిళలు సేవ్ వైజాగ్ స్టీల్ అంటూ పోస్ట్ కార్డుల ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ పోస్ట్ కార్డులను ప్రదర్శించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అభినందించింది.

ఆదానీ అవినీతిపై దర్యాప్తు చేయాలి

మణిపూర్‌పై పార్లమెంటులో చర్చించాలి
జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సీపీఐ నిరసన

విశాలాంధ్ర - విశాఖ: భారత ప్రధాని నరేంద్రమోడీ అప్తమిత్రుడు గౌతమ్ అదానీ కంపెనీల అవినీతి, తప్పిదాలు, క్రోని క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్ర, ఇటీవల బయటపడిన బొగ్గు, విద్యుత్ కుంభకోణాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు డిమాండ్ చేశారు. విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడుతూ న్యూయార్క్ జిల్లా కోర్టులో అదానీపై అవినీతి కేసు నమోదైందని, తక్కువ గ్రేడ్ బొగ్గును ఎక్కువ నాణ్యత కలిగిన బొగ్గుగా చూపించి ధరలను అమాంతం పెంచి ప్రభుత్వం రంగం సంస్థలకు అమ్మడం వలన దేశ ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడిందని మండిపడ్డారు. భారత సౌర విద్యుత్ సంస్థ (సెకి)తో ఎక్కువ ధరకు ఒప్పందాలు చేసుకోవడం ప్రధాని సహకారంతోనే జరిగిందని విమర్శించారు. అదానీ కంపెనీలు మన దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో రూ.2100 కోట్లు లంచంగా ఇచ్చాయని, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే రూ.1700 కోట్ల ముడుపులు ముట్టాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక సంఘటనలపై పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జిఎస్‌జె అచ్యుతరావు, ఎస్‌కె రెహమాన్, కె.సత్యాంజనేయ, పి.చంద్రశేఖర్, ఎం.మన్మధరావు, ఆర్.శ్రీనివాసరావు, జి.రాంబాబు, సిఎన్ క్షేత్రపాల్, ఏ.దేముడమ్మ, జి.జయ, బి.పుష్పలత, ఎన్.నాగభూషణం, పి.గోవింద్, వై.రాంబాబు, జి.కాసులరెడ్డి, ఎన్.అప్పన్న, ఏ.ఆదినారాయణ, సీహెచ్ కాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజారును వినియోగంలోకి తీసుకురావాలి: సీపీఐ

విశాలాంధ్ర - తగరపువలస: జీవీఎంసీ తగరపువలసలో ఉన్న రైతు బజార్ నిర్మాణం ఇప్పటికే పూర్తిస్థాయి నిర్మాణం కానందున తగరపువలసలో గల ప్రైవేట్ మార్కెట్లో నిత్యావసర వస్తువులు, ఇతర వస్తువులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని, తక్షణమే రైతు బజార్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతూ భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సిపిఐ నాయకులు వినతి పత్రం అందించారు. రోడ్డు మార్గంలో ఇరుపక్కల ఫుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, దీనివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. తక్షణమే రైతు బజారును ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కానూరు రాంబాబు, అప్పలరాజు, రామారావు పాల్గొన్నారు.

జీవో 21, 31లను రద్దు చేయాలి
ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వామనమూర్తి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆటో డ్రైవర్లపై ఆర్థిక భారాలు వేసే జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వామనమూర్తి డిమాండ్ చేశారు. డ్రైవర్లకు పిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు చేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయాలని సోమవారం ద్వారకా నగర్ జంక్షన్లో ఆటో డ్రైవర్ల నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వామనమూర్తి మాట్లాడుతూ డ్రైవర్లకు వాహన మిత్ర 15 వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లను నిలువు దోపిడీ చేసే ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు శ్రీరామ చిట్స్ అండ్ ఫైనాన్స్ అధిక వడ్డీలు వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకొని పిడి యాక్ట్ కేసులు పెట్టి ఆటో డ్రైవర్‌లకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు విద్యా, వైద్యంలో 50 శాతం రాయితీ కల్పించి పేద ఆటో డ్రైవర్ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో రవికృష్ణ స్టాండ్ అధ్యక్షులు యు.శివాజీ, కే దేముడు, ఈశ్వరరావు, వై.సతీష్, ఎం.భాస్కర్, ఎస్.అప్పలరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన 15 వరకు పొడిగింపు

విశాలాంధ్ర - విశాఖ: విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను ఈ నెల 15వ తేదీ వరకు పొడిగిస్తున్నామని విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పీఏ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుస్తక ప్రదర్శనకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు. వర్షాల కారణంగా కొన్ని రోజులు పుస్తక ప్రదర్శనను ప్రజలు వినియోగించుకోలేక పోయారని చెప్పారు. ఈ నెల 15వ తేదీ వరకు పుస్తక ప్రదర్శనను పొడిగించి నందున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

గ్రామ రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 90వ వార్డ్ బుచ్చిరాజుపాలెం, ఎన్.ఎస్.టి.ఎల్ గేటు ఎదురుగా మండల రెవిన్యూ కార్యాలయం వద్ద గోపాలపట్నం మండలం తహశీల్దార్ సి.హెచ్ రమేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గణబాబు గ్రామ సభలకు వచ్చిన బుచ్చిరాజుపాలెం గ్రామం పరిసర ప్రాంతంలైన వినోద్ నగర్, ఇందిరాప్రియదర్శిని కాలనీ, కాకని నగర్ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రామానాయుడు, ఓ.ఎస్.డి స్టీల్ ప్లాంట్ డిప్యూటీ కలెక్టర్ సునీత, గోపాలపట్నం సబ్ రెజిస్ట్రార్ డి.ఎస్.లక్ష్మీ నారాయణ, దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ) శేఖర్ బాబు, 90వ వార్డ్ అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్, విశాఖపట్నం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మల్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ సేవలు అభినందనీయం
ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - భీమిలి: భీమిలిలో గత 8 సంవత్సరాలుగా కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలిలో కలుగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉన్నాయన్నారు.

ప్రభుత్వంతో స్వచ్ఛంద సంస్థల సేవలు అవసరమని, కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ నిస్వార్థ సేవలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఫౌండేషన్‌కు అవసరమైన సహాయం అందిస్తానని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ మాట్లాడుతూ భీమిలికి మంచి విజన్ ఉన్న నాయకుడు గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా రావడంతో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఆర్ఆర్ ఇంజనీర్ శ్రీను, ఫౌండేషన్ సభ్యులు కె.సూర్యనారాయణ మూర్తి, కె.భానోజీరావు, కె.శ్రీనివాసరావు, వి.రాంబాబు, ఎం. శ్రీనివాసరావు, మొకర శంకర్, నాగరాజు, అప్పికొండ వెంకటరమణ, మైలపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.2.81 కోట్లు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీ ఆదాయం రూ.2,81,93,913/-లు చేకూరింది. బంగారం 000.126.300 మిల్లి గ్రాములు, వెండి 015.140.000 గ్రాములు లభించినట్లు కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు తెలిపారు. హుండీ లెక్కింపులో దేవస్థానం సిన్నంది, శ్రీహరి, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్‌కు కూటమి కార్పొరేటర్ల సన్మానం

విశాలాంధ్ర - విశాఖ: వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్‌ని సోమవారం మధ్యాహ్నం జీవీఎంసీ కార్పొరేటర్లు కలిసి ఘనంగా సత్కరించారు. వీఎంఆర్డీఏ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా కూటమి పార్టీలకు చెందిన జీవీఎంసీ కార్పొరేటర్లు చైర్మన్ ఛాంబర్ కి వచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎంవి ప్రణవ్ గోపాల్‌కి అభినందనలు తెలిపారు. టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జన సేన ఫ్లోర్ లీడర్ బి.వసంతలక్ష్మి, బీజేపీ ఫ్లోర్ లీడర్ జి. కవితలతో మిగిలిన కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ నగర అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు. రానున్న రోజుల్లో విశాఖ మరింత అభివృద్ధి చెందుతుందని, అందులో జీవీఎంసీ కార్పొరేటర్లు భాగస్వామ్యం కావాలని కోరారు.

విశాఖ డెయిరీ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపై విచారణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ డెయిరీ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ చేసే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఇటీవల నియమించిన సభా సంఘం సోమవారం తొలిసారి విశాఖలో పర్యటించింది. సభా సంఘం చైర్మన్ జ్యోతుల నెహ్రూ, సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన), దాట్ల సుబ్బరాజు (బుచ్చి బాబు)లు ముందుగా విశాఖ డెయిరీ ఛైర్మన్ ఛాంబర్లో ఆ సంస్థ ఎండీ ఎస్.వి. రమణ, పలువురు డైరెక్టర్లతో భేటీ అయ్యారు. వివిధ అంశాలపై ఆరా తీశారు. సొసైటీగా ఉన్న సంస్థ మాక్స్(మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ)గా తర్వాత కంపెనీగా ఎలా మారిందనే కోణంలో పూర్తి సమావేశం జరగ్గా ఆ సంస్థ ఎండీను విచారించారు. పలు అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. డెయిరీ ఆధ్వర్యంలో జరిగే కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలు ఏ విధంగా సాగుతున్నాయనే అంశాలపై ఆరా తీశారు. ట్రస్టులు ఎన్ని పెట్టారు... వాటిని ఎలా నిర్వహిస్తున్నారు... వాటికి ఆదాయం ఎలా వస్తుంది అనే కోణంలో పలు ప్రశ్నలు సంధించారు. రైతులకు భీమా, బోనస్ చెల్లింపులు ఎలా ఉంటున్నాయి అనే అంశాలపై ఆరా తీశారు. ఉద్యోగుల నియామకం, జీత భత్యాలు, ప్రమోషన్లు తదితర అంశాలను సభ్యులు అడిగారు. పాల సేకరణ ధర, బయట మార్కెట్లో డెయిరీ ఉత్పత్తుల విక్రయ విధానం, టెండర్లు, కాంట్రాక్టు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విశాఖ డెయిరీ ప్లాంటును సభా సంఘం చైర్మన్, సభ్యులు సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు.

అనంతరం సభా సంఘం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సమక్షంలో వివిధ విభాగాల జిల్లా అధికారులతో భేటీ అయ్యింది. భూములు, ట్రస్టులు, ఆసుపత్రి, ఐస్ క్రీం ప్లాంట్ల నిర్వహణ, డెయిరీ చైర్మన్ తాలూక బంధువులు, కుటుంబ సభ్యుల జోక్యంపై సమావేశానికి విచ్చేసిన ఎండీని ప్రశ్నించారు. కోర్టు కేసులు ఏమైనా ఉన్నాయా.. వాటి తాజా పరిస్థితి ఎంటని అడగ్గా ఎండీ సరైన సమాధానం చెప్పకపోవటంతో కలెక్టర్ జోక్యం చేసుకొని డెయిరీ నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల డాక్యుమెంట్లను, ఆడిట్ రిపోర్టులను, కోర్టు కేసుల వివరాలను సభా సంఘానికి సమర్పించాలని ఎండీని ఆదేశించారు. సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సూర్యదేవర ప్రసన్న కుమార్, డిప్యూటీ సెక్రటరీ రాజ్ కుమార్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు సంగీత్ మాధుర్, ఎస్.డి.సి. జయరామ్, కోఆపరేటివ్ అధికారి ప్రవీణ, కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత ఇతర అధికారులు పాల్గొన్నారు.

సెంట్రల్ జైల్లో మరణాలపై మెజిస్ట్రీరియల్ విచారణ జరపాలి: విదసం డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖ సెంట్రల్ జైల్లో జులై 30న జరిగిన దళిత యువకుడు ఉప్పాడ గౌరీ శంకర్ మరణంపై మెజిస్ట్రీరియల్ విచారణ జరపాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమితి కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. ఆనందపురం మండలం పేకేటి గ్రామానికి చెందిన ఉప్పాడ గౌరీ శంకర్ అనే దళిత యువకుడు ఈ ఏడాది జులై 30 విశాఖ కేంద్ర కారాగారంలో మృతి చెందాడని, ఇతను మరుగు దొడ్డిలో ఉరి వేసుకున్నట్టు జైలు అధికారులు ప్రకటించి చేతులు దులుపేసుకున్న నేపథ్యంలో మృతుడి తల్లి నర్సయ్యమ్మతో కలెక్టరును కలసి విదసం నేతలు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. కలెక్టరేట్ ఆవరణలో వెంకటరావు మాట్లాడుతూ గౌరీ శంకర్ మరణంపై కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేశారన్నారు. శవ పంచనామా సందర్భంగా పోలీసు అధికారులు వీరి గోడు పట్టించు కోలేదన్నారు. జైల్లో జరిగిన ఈ మరణ ఉదంతంపై జరగాల్సిన సహజ న్యాయ ప్రక్రియ ఏది జరగ లేదన్నారు. అంతర్గత విచారణ ప్రక్రియ గాని, మెజిస్ట్రీరియల్ విచారణ కాని ఇంతవరకు జరగ లేదన్నారు. ఇది ఆత్మహత్య అని జైలు అధికారులు తమకు తాముగా నిర్ధారించి కేసును మూసి వేసే కుట్రకు పూనుకున్నారని విమర్శించారు. ఖైదీల నడవడిక, ప్రవర్తనపై జైలు సిబ్బంది పర్యవేక్షణ లోపమే గౌరీ శంకర్ హఠాత్ మరణానికి కారణం అన్నారు. ఉప్పాడ గౌరీ శంకర్ మరణంతోపాటు జైల్లో భద్రతపై మెజిస్ట్రీరియల్ విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మృతుడి తల్లి ఉప్పాడ నరసయ్యమ్మ, సోద దాసి సుధాకర్, జాజి ఓంకార్, ఉప్పాడ రాము, రవి సంతోష్ పాల్గొన్నారు.

పుస్తక ప్రియులకు మంచి వేదిక విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన
ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాలాంధ్ర - విశాఖ: విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన పుస్తక ప్రియులకు ఒక మంచి వేదిక అని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. టర్నర్ చౌట్రీలో జరుగుతున్న విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ పుస్తక ప్రదర్శనలు నిర్వహించడాన్ని ప్రశంసించారు. ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. సాహితీ వికాసానికి ఎటువంటి లాభాపేక్ష లేకుండా కృషి చేస్తున్న విశాలాంధ్ర నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు చందు సుబ్బారావు, అరసం కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె అచ్యుతరావు, సీపీఐ నాయకులు సత్యాంజనేయలు, స్థానిక కార్పొరేటర్ పొడుగు కుమార్, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లూరు రూప, జనసేన నాయకులు మత్రివేముల శ్రీనివాసు టర్నర్ చౌట్రీ ఇఓ లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకి ఎస్‌బీఐ సేవలపై ఖాతాదారుల అసంతృప్తి

విశాలాంధ్ర - ఆనందపురం: బ్యాంకుకు వచ్చే కస్టమర్లకు సకాలంలో వారి పనిని పూర్తి చేసి వారికి ఇబ్బందులు కలగకుండా లావాదేవీలను నిర్ణీత సమయంలో పూర్తి చేయవలసిన బాధ్యత బ్యాంక్ సిబ్బందిపై ఉంది. ఇక్కడ అలా కాదు వివరాలకు వెళితే...మండలంలో వెల్లంకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్లప్పుడు రద్దీగా ఉండే బ్రాంచుల్లో ఒకటి. జంక్షన్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ చిన్నదిగా ఉన్నందున ఖాతాదారులు తాకిడి రోజుకి పెరుగుతుంది. ఇక్కడ ఖాతాదారులకు సేవలు అందించాల్సిన బ్యాంక్ సిబ్బంది సరిగా సహకరించడం లేదని గంటల తరబడి క్యూ లైన్‌లో వేచి ఉన్నప్పటికీ నగదు లావాదేవీలు విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఖాతాదారులు

వాపోతున్నారు. ఖాతాదారులు దాచుకోవలసిన నగదు బ్యాంకులో జమ చేసుకుంటారు. తగిన సమయానికి కావాల్సిన పరిస్థితుల్లో నగదును విత్ డ్రా చేసుకొని వారి అవసరాలు తగ్గట్టుగా వినియోగించుకుంటారు. సుదూర ప్రాంతాల నుంచి ఖాతాదారులు ఈ బ్రాంచ్‌కి వచ్చి నగదు లావాదేవీలు అనేకం చేస్తుంటారు. కస్టమర్లను గౌరవిం చాల్సిన సిబ్బంది ఖాతాదారులను ముప్ప తిప్పలు పెడుతున్నారు. ఇదివరకు కూడా ఈ బ్రాంచ్ విషయంలో సిబ్బంది తీరు సరిగా లేకపోవడంతో అనేకమంది ఖాతాదారులు వేరే బ్యాంకులకు తమ యొక్క ఖాతాలను మార్చుకున్నారు. అయినప్పటికీ సిబ్బంది తీరు మారలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బ్రాంచ్ మేనేజర్ సిబ్బంది చొరవ తీసుకొని ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండా లావాదేవీలు పూర్తి చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యార్థుల ఫ్లాష్ మ్యాబ్

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మంగళవారం నుండి రెండు రోజులపాటు జరగబోయే యూనివర్సిటీ కల్చరల్ ఫెస్ట్ జయప్రదం చెయ్యాలని కోరుతూ విద్యార్థుల ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఆంధ్రా యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో 10,11 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనున్న యూనివర్సిటీ కల్చరల్ ఫెస్ట్‌ని జయప్రదం చేయాలని యూనివర్శిటీలోని బాస్కెట్ బాల్ గ్రౌండ్‌లో ఫ్లాష్ మాబ్ ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ కమిటీ కార్యదర్శి డి.వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులంతా రెండు రోజుల పాటు జరగనున్న సాంస్కృతిక కార్యక్రమాలలో యూనివర్సిటీలో అన్ని విభాగాల విద్యార్థులు పాటలు, డ్యాన్స్‌లు, స్కిట్‌లు, ఇతర కార్యక్రమాలు ప్రదర్శించనున్నారన్నారు. యూనివర్సిటీ విద్యార్థులం దరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

జీవో నెంబర్ 77 రద్దు చేయాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - విశాఖ: గత ప్రభుత్వం జీవో 77 తీసుకొచ్చి ప్రైవేట్ పిజి చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్‌ని రద్దు చేసిందని, దీనివల్ల అనేకమంది పేద, మధ్య తరగతి విద్యార్థులు ఫీజులు కట్టలేక ఇబ్బందులకు గురవడంతోపాటు, చదువు ఆపేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు విమర్శించారు. విద్యార్థుల డిమాండ్లపై కలెక్టర్ ఎం.ఎన్.హరేంధ్ర ప్రసాద్‌కి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ.4,800 కోట్ల పైచిలుకు ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయలేదని, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ గతంలో యువగళం పాదయాత్రలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకూ హామీ అమలు కాలేదని అన్నారు. దీనివల్ల కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు కట్టాలని విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురిచేసి ఇబ్బందులు పెడుతున్నాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తక్షణమే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్. నాయకులు జె.అభిషేక్, ఏ.పవన్ కళ్యాణ్, కె.శివరాజ్ కుమార్ పాల్గొన్నారు.

58వ వార్డులో వైద్య శిబిరం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 58వ వార్డులో వార్డు అధ్యక్షులు ముప్పిన ధర్మేంద్ర పుట్టినరోజు సందర్భంగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సుమారు 20 మందిని కంటి ఆపరేషన్‌ను పంపించారు. 180 మందికి పైగా ప్రజలు, షుగర్, బీపీ, ఇసిజి, రెగ్యులర్ హెల్త్ చెకప్, డెంటల్ చెకప్ చేశారు. ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన టీఎన్‌టీయూసీ నాయకులు

విశాలాంధ్ర - మల్కాపురం: హిందూస్తాన్ షిప్ యార్డ్‌లో డీసీపీ రాజేంద్ర ప్రసాద్‌ను టీఎన్‌టీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యార్డు పరిస్థితులను డీసీపీకి వివరించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ క్వారీ లారీ అసోసియేషన్ అధ్యక్షుడుగా మద్దిల

విశాలాంధ్ర - భీమిలి: విశాఖ క్వారీ లారీ అసోసియేషన్ అధ్యక్షుడుగా భీమిలి మండలం సింగనబంధ పంచాయతీ మద్దిలపేట గ్రామానికి చెందిన మద్దిల వెంకటరమణ అలియాస్ పొట్టి రమణ ఎన్నికయ్యారు. సెక్రటరీగా బొట్ట సురేష్, వైస్ ప్రెసిడెంట్‌గా తాడితూరుకు చెందిన కొయ్య శ్రీను ఎన్నికయ్యారు. మద్దిల వెంకటరమణ తగరపువలస మహారాజుపేట వద్దగల శ్రీ కోదండ రాముని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రౌతు రామకృష్ణ, మద్దిల అప్పలరాజు, మద్దిలవెంకట అప్పలరాజు, మద్దిలవెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఎమ్మార్డీఏ ఛైర్మన్‌కు ముమ్మన అభినందనలు

విశాలాంధ్ర - పెందుర్తి: వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రణవ్ గోపాల్‌ను సోమవారం జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. కార్పొరేటర్‌తోపాటు బిజెపి పెందుర్తి యువమోర్చా అధ్యక్షులు ఎ.శ్రీకాంత్, చిక్కాల సతీష్, బొబ్బర నాగరాజు పాల్గొన్నారు.

కాలువ సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం రేవిడి పంచాయతీలో ఊరి నుంచి పోతున్న మురికి నీరు కాలువను అడ్డగించడంపై సోమవారం ఎంపీడీవోకు, తహశీల్దార్‌కు రేవిడి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని మురికి నీరు ప్రవహిస్తున్న కాలువ మార్గాన్ని పంది బంగారమ్మ మూసివేయడంతో గ్రామంలోని మురికి నీరంతా ఎక్కడదక్కడ ఆగిపోవడం జరిగిందని ఈ విషయంపై గ్రామస్తులు స్థానిక పంచాయతీ

కార్యదర్శికి, సర్పంచ్‌కు ఫిర్యాదు చేయగా వారు వచ్చి మురుకు కాలువను, ఆక్రమించిన ప్రదేశాన్ని పరిశీలించగా పంది బంగారమ్మ, మరగడ శ్యామల ఇద్దరూ వచ్చి వారితో తగాదాకు దిగారు. కావున ఆ వివాదంలో ఉన్న మురికి కాలువ ప్రదేశాన్ని పరిశీలించి విచారణ జరిపి మురికి కాలువ మార్గాన్ని తెరిపిస్తారని తద్వారా గ్రామంలో రోగాల బారిన పడకుండా కాపాడాలని విన్నవించారు.

చిట్టివలసలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - తగరపువలస: భీమునిపట్నం మండలం చిట్టివలస సచివాల యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మీ భూమి - మీ హక్కు అనే నినాదంతో రెవెన్యూ సదస్సు ఎమ్మార్వో రామారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిన్ని కుమారి లక్ష్మి, టిడిపి పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్, మాజీ కౌన్సిలర్లు బడిగంటి నీలకంఠం, పిట్ట వెంకట్రావు, చేట్ల రమణ, అడ్డగర్ల రవికుమార్, రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పిట్ట సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. ఈ ప్రాంతంలో పలు ప్రజా అవసరాలైన జూనియర్ కాలేజీ, ఆసుపత్రి, ఆర్టీసీ కాంప్లెక్స్, కళ్యాణ మండపం, స్పోర్ట్స్ క్లబ్, అంగన్వాడి సెంటర్లు, పోలీస్ స్టేషన్, సచివాలయ భవనాలు వంటి వాటి కోసం భూమి అవసరం వుందని విన్నవించారు. ఈ కార్యక్రమంలో చిట్టివలస చెరువుపై సమగ్ర సర్వే చేపించి హద్దులు నిర్ణయించి ఆక్రమణలు తొలగించాలని వినతులు అందాయి.

ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ప్రియాంక దండి ఆధ్వర్యంలో ఇసుకతోట మినీ వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ప్రియాంక మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు వాహన ఇంధన ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉన్నాయని,

ప్రస్తుతం ఉన్న ధరల వల్ల ఇందన ధరల కారణంగా భారమైపోయిందని వ్యాన్ డ్రైవర్లు తెలిపారని, గ్రీన్ టాక్స్, ఇన్సూరెన్సు ధరలు పెరిగిపోయాయని, వేరే దారి లేక కష్టంగా ఉన్న ఈ రంగం వదలలేకపోతున్నారన్నారు. రామనగర్‌లో ఉన్న ఏఎస్ రాజా రక్తదాన కేంద్రంలో ప్రియాంక దండి నాయకత్వంలో పలువురు కార్యకర్తలు రక్తదానం చేసారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు కాండవ గాయత్రి, నాయకులు మెహర్, నాగరాజు, వెంకటేష్ దేవర, ప్రసాద్, రమణ, ఇసుకతోట మినీ వ్యాన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జగన్ అరాచకాలే ఓటమికి నిదర్శనం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి: గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలన ఎంత దుర్మార్గంగా, దౌర్జన్యంగా, ఆరాచకంగా సాగిందో రాష్ట్రంలో ప్రభుత్వం మారితేనే గాని అర్థం కాలేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి టీడీపీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలకే గత వైసిపీ ప్రభుత్వం ఆరాచకాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. వారు వీరు అని తేడా లేకుండా ఎవరికి ఏది దొరికితే అది దోచుకోవడానికే వారికి ఐదేళ్ల పూర్తి సమయం పట్టిందని అన్నారు. కాకినాడ పోర్టు కేంద్రంగా

జరిపిన రేషన్ బియ్యం ఆరాచకం దగ్గర నుండి దేవాదాయ శాఖకు చెందిన భూములు, రెవెన్యూ భూములు, ప్రైవేటు భూములతో సహా పారిశ్రామిక వేత్తలను భయపెట్టి రాయించుకున్న కంపెనీ వాటాల వరకు ఎన్నెన్ని విన్యాసాలు చేశారో రాష్ట్ర ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతుందని అన్నారు. అరాచక పాలనకు గుర్తింపుగా రాష్ట్ర ప్రజలు ఈ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేవలం 11 సీట్లు ఇచ్చిన విషయం గుర్తుంచుకొని మసలుకోవాలని అన్నారు. తల్లిని, చెల్లిని గౌరవించలేని మీరు కూటమి ప్రభుత్వ పాలన గురించి మాట్లాడొద్దని హితవు పలికారు.

ఆత్మగౌరవంతో జీవించడానికి హక్కులు అవసరం

విశాలాంధ్ర - మల్కాపురం: జీవించడం అంటే కేవలం ప్రాణంతో ఉండడమే కాదని, ఆత్మగౌరవంతో జీవించడం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. వ్యక్తిత్వ వికాసానికి, సమాజ ప్రగతికి, ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి హక్కులు ఎంతో అవసరమని అన్నారు. దోపిడీ నుండి విముక్తిని పొందడానికి,

దురాచారాలను నిర్మూలించడానికి, మానవ హక్కులపై అవగాహన ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి మాట్లా డుతూ అన్ని హక్కుల్లోకి ప్రాణ రక్షణ హక్కు అత్యంత ప్రముఖమైనదని, 1948 డిసెంబర్ 10వ తేదీన విశ్వ మానవ హక్కుల ప్రకటన లో మానవ హక్కులను వివరంగా చర్చించారని అన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథక వాలంటీర్లు, ఇతర ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. వీరందరిని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కేస్లిన్ అభినందించారు.

ప్రజా సేవలో స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్

విశాలాంధ్ర - తగరపువలస: స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ చంద్రమూర్తి ఆధ్వర్యంలో ఆనందపురం మండలానికి చెందిన రౌతు శ్రీను తన సొంత నిధులతో స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ద్వారా పేద మహిళలకు 4 టైలరింగ్ మిషన్‌లను పంపిణీ చేశారు. జోగా భవాని మిందివానిపాలెం, లోకిరెడ్డి లక్ష్మి సొంత్యాం, ఎన్ని నాగమణి నీలకుండీలు, కొంచాడ ప్రభావతిలకు ఈ మెషిన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు.

ఆట, పాటలతో ఆత్మీయ సందడి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉక్కు నగరంలోని స్వర్ణ జయంతి పార్కులో ఆత్మీయ సందడి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు, పిల్లలు ఆట, పాటలతో సందడి చేసారు. ఉక్కు జనరల్ మేనేజర్ ఎన్.వీరేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఉక్కులో విధులు నిర్వహిస్తూ ఆట, పాటలతో సందడి చేయడం హర్షణీయం అని అన్నారు. సంఘం అధ్యక్షులు ఎన్.కుమార స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్, ప్రతినిధులు బి.వెంకటేశ్వర్లు, టి.ప్రభాకర్, ఎన్.నర్సింగరావు, జె. శ్రవణ్ కుమార్, సి.హెచ్.రవి కుమార్, ఎం.చంద్రశేఖర్, మోతుకూరి వేణు గోపాల్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈనెల 31న ఉద్యోగ విరమణ చేస్తున్న ఉక్కు డి.జి ఎం కె.వేణుగోపాల్ దంపతులను సంఘం ప్రతినిధులు శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.

బాల్యవివాహాలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - ఆనందపురం: మండల స్థాయిలో కిసోరి వికాసం కార్యక్రమాన్ని సోమవారం ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండల స్థాయిలో ఉన్న ఎంఎస్ఐసిఎస్, ఏఎన్ఎన్ఎస్, డబ్ల్యూ ఏ, ఉపాధ్యాయులు శిక్షణ అందించారు. ముఖ్యంగా బాలల హక్కులు, బాల్య వివాహాలు, ఫోక్సో యాక్ట్, కిసోరి బాలల యొక్క విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి జయదేవీ, సిడిపిఓ శ్రీదేవి, ఎంపీడీవో జానకి, సినిడిఓ కలీషా, ఎంఈఓ 2 గంగరాజు, పిహెచ్సి అధికారి గంగు నాయుడు, ఐసీ డిస్ సూపర్వైజర్ పివి రత్నం, రేఖ వాణి ఉమా జానికి, సరిత తదితరులు పాల్గొన్నారు.

11న జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ అధ్యక్షతన ఈనెల 11 న బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ చైర్పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన ఆమె ఛాంబర్ సమీపంలోని వి.సి హాలులో, జడ్పీ సమావేశ మందిరంలో ఒకటి నుంచి ఏడు వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు వేర్వేరుగా ఉదయం 10.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని, సంబంధిత ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. 2, 5వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 10.00 గంటలకు, 3, 4వ స్థాయీ సంఘ సమావేశాలు 11.00 గంటలకు, 1, 6, 7వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 12.00 గంటలకు జరుగుతాయని వివరించారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సమావేశాలకు హాజరుకావాలని ప్రకటన ద్వారా కోరారు.

కోరమండల్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గ్రోమర్ రైతు సంబరాలు

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశంలోని సుప్రసిద్ధ వ్యవసాయ పరిష్కారాల ప్రదాత కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, హైదరాబాద్‌లో జరిగిన గ్రోమర్ రైతు సంబరాలు మెగా లక్కీ డ్రా విజేతలకు బహుమతులు అందజేయటంతో పాటుగా వేడుకలు చేసుకోవడం ద్వారా రైతు సమాజంతో తన శాశ్వత భాగస్వామ్యాన్ని బలోపేతం చేసింది. భారతదేశ వ్యవసాయ పురోగతిని రూపొందించడంలో కీలక పాత్ర పోషించినందుకు ప్రశంసిస్తూ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రైతులకు ట్రాక్టర్లు మరియు రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్‌సైకిళ్లను ప్రదానం చేశారు. రైతులు, ఛానెల్ భాగస్వాములు మరియు సీనియర్ కంపెనీ అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమం, రైతుల ఆకాంక్షలకు మద్దతు ఇవ్వడం మరియు వ్యవసాయ వృద్ధిని ప్రోత్సహించడంలో కోరమాండల్ యొక్క స్థిరమైన నిబద్ధతను ప్రతిబింభించిందని కోరమండల్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.శంకరసుబ్రమణియన్ అన్నారు.

డిసెంబర్ 11 నుండి ఐక్యూ13 విక్రయాలు

విశాలాంధ్ర/విశాఖపట్నం: అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13 విడుదలతో పరిశ్రమ ప్రమాణాలను పునర్నిర్వచిస్తోంది. ఫ్లాగ్‌షిప్ డివైజ్ సాటిలేని పనితీరు, అత్యాధునిక ఫీచర్లు, ప్రీమియం డిజైన్‌ను మిళితం చేస్తుంది. ఐక్యూ13 12జీబీ ర్యామ్+256జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.54,999 (ప్రభావం: రూ.51,999), 16జీబీ ర్యామ్+512 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.59,999గా ఉంది. లెజెండ్, నార్డో గ్రే అనే రెండు రంగుల్లో ఇది లభిస్తుంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డులపై రూ.3,000 ఫ్లాట్ డిస్కౌంట్‌తో పాటు లాంచ్ ఆఫర్లను కస్టమర్లు పొందవచ్చు. నాన్ వివో/ఐక్యూ డివైజ్‌లకు రూ.3,000, వివో/ఐక్యూ డివైజ్‌లకు రూ.5,000 ఎక్స్ఛేంజ్ బోనస్ లభిస్తుంది. అదనంగా, 9 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఐక్యూ13, వివో ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లు, ఐక్యూ ఇ-స్టోర్, అమెజాన్.ఇన్‌లో అందుబాటులో ఉంటుంది. వివో ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లు, ఇతర మెయిన్‌లైన్ స్టోర్‌లలో దాని లభ్యతతో, ఈ విస్తరణ ఐక్యూ పరికరాలను ప్రత్యక్షంగా అనుభవించే, కొనుగోలు చేసే సౌలభ్యాన్ని నిర్ధారిస్తుంది.

జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు 76 వినతులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు 76 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో జివిఎంసి కమీషనరు డా.పి.సంపత్ కుమార్‌తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 76 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 09, 3వ జోన్ కు 10, 4వ జోన్ కు 06, 5వ జోన్ కు 08, 6వ జోనుకు 10, 7వ జోన్ కు 01, 8వ జోన్ కు 08, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 22 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అండ్ అకౌంట్సు విభాగమునకు 06, రెవెన్యూ విభాగమునకు 09, ప్రజారోగ్య విభాగమునకు 13, పట్టణ ప్రణాళిక విభాగమునకు 36, ఇంజినీరింగు విభాగమునకు 06, మొక్కల విభాగమునకు 04, యు.సి.డి విభాగానికి 02 కలిపి మొత్తంగా 76 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద నపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్

శివప్రసాద్ రాజు, ప్రధానవైద్యాధికారి డా.నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, ఎఫ్ఎ ఎఒ మల్లికాంబ, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్, డిడిహెచ్ ఎం.దామోదర్‌రావు, పర్యవేక్షక ఇంజనీర్లు , కెవిఎన్ రవి,శాంసన్ రాజు, గోవిందరావు, రామ్మోహన్రావు, సంపత్ కుమార్, సిటీ ప్లానరు మీనాకుమారి, ఎసిపి లు వెంకటరావు, రామకృష్ణ, బయాలజిస్ట్ సాంబమూర్తి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, ఆర్.ఎఫ్.ఒ హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్‌లో వేడుకగా జెన్ జీల్ 2024 మెగా కాంపిటేషన్స్

విశాలాంధ్ర - పెందుర్తి: ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో సోమవారం జెన్ జీల్ 2024 మెగా కాంపిటేషన్స్ వేడుకగా ప్రారంభమైనాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఈ ఫ్లోరా తెలియజేశారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు వాలీబాల్, డ్రాయింగ్, సింగింగ్ కాంపిటేషన్స్ ఉత్సాహంగా జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టి.థియోఫిలస్ ఈ కాంపిటేషన్లో 120 ఇంటర్ విద్యార్థులు భాగస్వామ్యం అయ్యారు అని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. జెన్ జీల్ 2024 కాంపిటీషన్స్‌లో క్లాసికల్ సింగింగ్లో సోఫియా కాలేజ్ ఫస్ట్ ప్రైజ్, సెకండ్ ఆనంద్ సాయి కాలేజికి, ఫోక్ సింగింగ్‌లో ఫస్ట్, అంబేద్కర్ జూనియర్ కాలేజ్, సెకండ్ సోఫియా జూనియర్ కాలేజ్, పేట్రియేటిక్‌లో సోఫియా ఇంటర్ కాలేజ్ ఫస్ట్ ప్రైజ్ రాగా, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ సెకండ్ ప్లేస్ వచ్చింది. వాలీబాల్‌లో కొత్తవలస గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ విన్నర్ కాగా, ఆనంద్ సాయి, పెందుర్తి రన్నర్‌గా నిలిచాయి. డ్రాయింగ్‌లో ఫస్ట్ ప్లేస్ సోఫియా జూనియర్ కాలేజ్, సెకండ్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జూనియర్ కాలేజ్‌కి, తృతీయ బహుమతి ఆనంద్ సాయి కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్ పెందుర్తికి వచ్చిందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. ఆదర్శ్ జెన్ జీల్ 2024లో కళాశాల సిబ్బంది, విద్యార్థులు భాగస్వామ్యంతో విజయవంతంగా జరిగినందుకు కరస్పాం డెంట్ టి.థియోఫిలస్ అభినందిస్తూ 10వ తేదీన జరగబోయే చెస్, క్యారమ్స్, బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ కాంపిటేషన్స్‌కు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవచ్చని ఎంట్రీ ఫ్రీ అని ఈ సందర్భంగా తెలియజేశారు.

విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ
మానవత్వం చాటిన ఘట్టమనేని బోస్

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు పేద విద్యార్థినులకు సోమవారం శ్రీ మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ 2 సైకిల్‌లను పంపిణీ చేసి ఆయన మానవత్వాన్ని చాటుకున్నారు. గొట్టిపల్లి హై స్కూల్లో చదువుతున్న చీమల మెట్టపాలెం నకు చెందిన జాన వరలక్ష్మి (9వ తరగతి), కుసులువాడ గ్రామానికి చెందినవిల్లా వర్ష(7వ తరగతి) ఆయా గ్రామాల నుండి నిత్యం పాఠశాలకు నడిచి రావలసి ఉండడంతో ఈ విషయాన్ని స్థానిక నాయకులు బోసు బాబు దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై స్పందించిన ఆయన ఇద్దరు విద్యార్థినులు కి సైకిల్ లు కొనుగోలు చేసి ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండలంలోని విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న బోసుబాబు కు స్థానిక నాయకులు, పాఠశాల హెచ్ఎంను ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బంటు అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు, పాఠశాల కమిటీ

కమిటీ చైర్మన్ వెన్ని నారాయణరావు, గిడిజాల మాజీ సర్పంచ్ కోరాడ రాము, కూటమి నాయకులు ఎర్ర బంగారు నాయుడు (బన్నీ), కోరాడ వైకుంఠం, కోరాడ తమ్మునాయుడు, సుంకర శివ ఇతర నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి 218 విజ్ఞప్తులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్‌తోపాటు.... జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శేష శైలజ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో నలుమూలల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 218 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 97

ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 13, జీవీఎంసీ సంబంధించి 50 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 58 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

వీఎంఆర్డీఏ ప్రజా దర్బార్‌కి విశేష స్పందన

విశాలాంధ్ర - విశాఖ: వీఎంఆర్డీఏ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఎం వి ప్రణవ్ గోపాల్ నేతృత్వంలో ప్రారంభించిన ప్రజా దర్బార్‌కి విశేష స్పందన లభిస్తోంది. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కి గత వారంలో కంటే ఎక్కువ మంది అర్జీదారులు వచ్చి తమ అర్జీలు అందజేశారు. వాటిని చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ గారు, కమిషనర్ విశ్వనాథన్ రూ స్వీకరించి,

గతంతో పోలిస్తే పెరిగిన అర్జీలు
ఫిర్యాదులు స్వీకరించిన వీఎంఆర్డీఏ చైర్మన్, కమిషనర్

అర్జీదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్య తెలుసుకున్నారు. వారి అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితులు ఇచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా దర్బార్‌కి వచ్చిన అర్జీలను పరిష్కరించటంలో అలసత్వం వహించవద్దని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కి 16 మంది అర్జీలు ఇచ్చారు. వాటిలో ఇంజినీరింగ్ -2, ప్లానింగ్ -5, రెవెన్యూ -5 మిగిలినవి ఇతర విభాగాలకు చెందినవి ఉన్నాయి. ప్రజా దర్బార్ కి జాయింట్ కమిషనర్ కె రమేష్, ఇతర విభాగ అధిపతులు భవాని శంకర్, శిల్ప, హరిప్రసాద్, శివానీ, వేణుగోపాల్, పరిపాలనా ధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. వీఎంఆర్డీఏకి చెందిన సమస్యలపై అర్జీలను ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా దర్బార్‌కి వచ్చి సమర్పించాలని చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ కోరారు. తాను స్వయంగా పాల్గొని అర్జీలు స్వీకరిస్తానని చెప్పారు.

పొట్నూరు గ్రామ రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం పొట్నూరు గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో అత్యధిక వినతులు వచ్చినట్లు స్థానిక తాసిల్దార్ ఆనంద్ రావు తెలియజేశారు. సుమారు 127 వినతులు వచ్చినట్లు తెలియజేశారు. అందులో 1 బి పదకొండు, ఇన్కమ్ సర్టిఫికెట్స్ 41, కుల ధ్రువీకరణ 16 ముటేషన్ 45 కొరకు వినతులు వచ్చినట్లు తెలియజేశారు. వీటిలో అప్పటికప్పుడే సుమారు 75 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలియజేశారు. మండలంలో ఇప్పటివరకు జరిగిన గ్రామ సదస్సులో అత్యధికంగా పొట్నూరులో వచ్చినట్లు తెలియజేశారు. మిగిలిన సమస్యలను సాధ్యమంత త్వరలో పూర్తి చేస్తామని లబ్ధిదారులకు

తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ , మండల రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

11న గీతంలో "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్"

విశాలాంధ్ర – మధురవాడ: దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్" కు ఆంధ్రప్రదేశ్‌లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిథ్యం ఇవ్వనున్నది. గీతంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలలో గల మరో 50 విద్యాలయాలలో, ఐఐటిలలో జరిగే ఈ స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వర్చ్యువల్‌గా ప్రారంభించనున్నారు. గీతంలో జరిగే స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్‌లో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి 29 విద్యార్థి బృందాలు పాల్గొనున్నాయని పోటీలకు విశాఖ పర్యవేక్షకుడిగా వ్యవహరిస్తున్న బి.రాజ్‌కుమార్ తెలిపారు. స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్‌లో 17 అంశాల పై విద్యార్థుల నుంచి నూతన పరిష్కారాలను, ఆలోచనలను ఆహ్వానించగా గీతం పోటీలలో పాల్గొనే జట్లు బ్లాక్‌చైన్ మరియు సైబర్ సెక్యూరిటీ, విపత్తుల నిర్వహణ, స్మార్ట్ ఎడ్యుకేషన్, రెన్యువబుల్ ఇంజనీరింగ్ అంశాలపై తమ ఆలోచనలను ప్రతిపాదించడానికి ముందుకు వచ్చాయని పేర్కొన్నారు. న్యాయ నిర్ణేతల సమక్షంలో స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ జట్ల ఆలోచనలను పరిశీలించి విజేతలను ప్రకటిస్తామన్నారు. కాగా గీతం పోటీలలో పాల్గొనే జట్లలో తమళనాడు నుంచి పూర్తిగా మహిళలతో కూడిన జట్టు పాల్గొనడం విశేషం అని తెలిపారు. గీతం జట్టు తమిళనాడులోని ఎరోడ్‌లోగల ఎక్సెల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే పోటీలకు హాజరవుతోందని వెల్లడించారు.

స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ విశిష్టత :

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ గత ఆరు సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులకు ముందుగా కేంద్ర ప్రభుత్వ మరియు ఇతర శాఖలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం కనుగొనాల్సిందిగా సూచిస్తారు. ఉత్తమ పరిష్కారం తెలిపే జట్లను గుర్తించి ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్-24 పోటీలలో పాల్గొనే జట్లకు 54 ప్రభుత్వ శాఖలు, విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న 250 సమస్యలను పరిష్కారం తెలపాల్సిందిగా సూచించారు. వివిధ రాష్ట్రాలలో నిర్వహించిన పోటీలలో 86వేల జట్లు పాల్గొనగా వాటిలో 49 వేల విద్యార్థి జట్లను జాతీయ స్థాయిలో ఈ నెల 11వ తేదీన జరిగే పోటీలకు ఎంపిక చేశారు. ఈ విధంగా గీతంలో జరిగే పోటీలకు 174 మంది విద్యార్థులు 14 రాష్ట్రాల నుంచి తరలి రానున్నారు.

సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ

ముఖ్య అతిధిగా పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర – ఆనందపురం: రోడ్డు ప్రమాదాలలో మృత్యువాత పడిన కుటుంబాలకు జనసేన పార్టీ బాసటగా నిలిచింది. పార్టీ శ్రేణులకు ఎటువంటి కష్టం వచ్చిన పార్టీ అండగా నిలబడాలి అని జనసేన అధ్యక్షులు ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన జనసేన సభ్యత్వ భీమా ఎన్నో కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుంది.

ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన బీమిలి నియోజకవర్గం లోని వారి కుటుంబాలకు అంకోసా ఫంక్షన్ హాల్ జిల్లా పరిషత్ వద్ద బీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో నాదెండ్ల మనోహర్ 5 లక్షల చెక్కులను కనకాల వెంకటేష్ లక్మిపురం పల్లా గన్నిరాజు డి ముకవరం చదళ్లా లక్ష్మి పద్మావతి వాసిపల్లి రాము(లేటు) వాసుపల్లి రాణి లకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బీమిలి భూత్ ఇన్చార్జి శాకరి శ్రీను బాబు, కృష్ణయ్య, భీమిలి మండల అధ్యక్షులు నక్కా శ్రీధర్, పద్మనాభం మండల అధ్యక్షులు కురిమీన రామ స్వామి నాయుడు, విశాఖ జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ వెన్ని బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పరదేశిపాలెం టు గంభీరం రోడ్డు ఏర్పాటు చేయడం తగదు

విశాలాంధ్ర – ఆనందపురం: పరదేశి పాలెం టు గంభీరం పంచాయితీలోని బడా బాబుల లబ్ధి కోసం రోడ్డు ఏర్పాటు చేయడం తగదని గంభీరం గ్రామపంచాయతీ సర్పంచ్ వానపల్లి లక్ష్మి, ముత్యాలరావు తో పాటు గ్రామస్తులు సోమవారం వి ఎం ఆర్ డి ఏ వైస్ చైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. పరదేశి పాలెం నుండి గంభీరానికి రోడ్డు ఏర్పాటుకు 2023లో పంచాయతీ వారికి తెలియజేయకుండా కొంతమంది బడాబాబులు లబ్ధికోసం 60 అడుగుల రోడ్డును కోట్లాది రూపాయలు ఇచ్చించి రైతుల జిరాయితి భూములు, కొండ భూములను స్వాధీనపరచుకొని అక్రమంగా రోడ్డు వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని దీనిని నిలుపుదల చేయాలని గ్రామస్తులు వినతి పత్రంలో పేర్కొన్నారు. వి ఎం ఆర్ డి ఏ వారు రోడ్డు ఏర్పాటుకు గ్రామ పంచాయితికి సమాచారం ఇవ్వకుండా ఇస్తానుసారంగా సర్వే చేసి రాళ్లు ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు ఇచ్చి రోడ్డు ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా బడా బాబులు లబ్ధి కోసం ఏర్పాటు చేస్తున్న ఈ రోడ్ల వల్ల రైతులు గ్రామపంచాయతీకి రైతులకు ఎటువంటి సమాచారం లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరించి ఈ రోడ్డు ఏర్పాట్లను నిలుపదల చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

విశాఖ డెయిరీ యాజమాన్యం అక్రమాలపై

సిబిఐతో విచారణ జరపాలి

పాల సేకరణ ధరలు పెంచాలి
విచారణ కమిటీకి పాడి రైతుల నివేదన....

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: విశాఖ డైరీ మీద రాష్ట్ర ప్రభుత్వం వేసిన ప్రత్యేక హౌస్ కమిటీ చైర్మన్ జ్యోతుల నెహ్రూ సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్ వి ఎస్ కె కె రంగారావు , దాట్ల సుబ్బరాజులకు పలు రాజకీయ పార్టీలు నేతలు, ప్రజా సంఘాలు, పాడి రైతులు ఫిర్యాదులు చేశారు. సోమవారం ఉదయం విశాఖ డైరీ ప్రాంతాన్ని కమిటీ చైర్మన్ , సభ్యులు పరిశీలించి పలు అంశాలపై ఆరా తీసినట్లు తెలిసింది ఈ సందర్భంగా యాజమాన్యం అక్రమాలపై అనేక ఫిర్యాదులు అందాయి. విశాఖ డెయిరీ అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి పాలరైతుల ఆస్తులను కాపాడాలని, విశాఖ డెయిరీ పాడి రైతులకు తగ్గించిన పాల సేకరణ ధరను వెంటనే పునరుద్ధరించాలి. కంపెని యాక్టు నుండి సొసైటీ యాక్టులోకి విశాఖ డెయిరీని తీసుకురావాలని కోరారు. ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో వ్యవసాయం తరువాత ప్రధాన జీవనాదారం పాడి. ఈ జిల్లాల పరిధిలోని దాదాపు 3500 గ్రామాలకు చెందిన 3లక్షల మంది పాడి రైతులు పాల ఉత్పత్తి సంఘాల ద్వారా విశాఖ డెయిరీకి పాలను ఉత్పత్తి చేస్తున్నారు. వ్యవసాయం తరువాత 30శాతం ప్రజానీకం పాడి వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. అటువంటి పాడి రైతుల ఆస్తులను పరిరక్షించి, ప్రోత్సహించాల్సిన విశాఖ డెయిరీ పాలకవర్గం తమ సొంత ఆస్తులను కూడబెట్టుకో వడానికి అనేక తప్పుడు మార్గాలను ఎంచుకొని వివిధ రూపాల్లో అవినీతికి పాల్పడుతుంది. పాల ఉత్పత్తిదారులకు చెందిన ఆస్తులను కొద్ది మంది వ్యక్తులు తమ సొంతం చేసుకుంటున్నారు. 2016లో రూ. 1100 కోట్లు ఉన్న టర్నోవర్ 2020లో అది సుమారు రూ. 2000 కోట్లు దాటింది. ఇప్పుడు 2వేల కోట్ల టర్నోవర్ నుండి నేడు నష్టాల బాటలో, అప్పులు వేటలకు తీసుకొచ్చారని అనేక ఆరోపణలు వ్యక్తమౌతున్నాయి. ఈ తరహా అవినీతి, అక్రమాల ప్రయత్నాలను వెంటనే నిలిపివేయడానికి ప్రభుత్వం జోక్యం చేసుకొని సిబిఐ తో విచారణ జరిపించేలా తగిన చొరవ తీసుకోవాలని పాడి రైతులు డిమాండ్ చేశారు.

ఉత్తరాంధ్ర జిల్లాల్లో 3లక్షల మంది రైతులు పాడిపై ఆధారపడి ఆవులను మేపుకొని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. పాల ఉప ఉత్పత్తులు ద్వారా కోట్లాది రూపాయలు వస్తున్నప్పటికీ పాడి రైతులకు గిట్టుబాట ధర ఇవ్వడంలేదు. కనీసంగా ఆవుపాలకు లీటరకు 50 రూపాయలు, గేద పాలకు లీటరకు 80/%-% రూపాయలు ఇవ్వాలి. కానీ పాల డెయిరీల యాజమాన్యాలు ఆవు పాలుకి లీటరు దగ్గర మూడు రూపాయలు తగ్గించడం వలన పాడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. పశుపోషణ వ్యయం విఫరీతంగా పెరిగినప్పటికీ విశాఖ డెయిరీ యాజమాన్యం పాలసేకరణ ధరలు పెంచకుండా ధరలను తగ్గించడం దుర్మార్గం. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పాల ధరలను పెంచి పాడి రైతులను ప్రోత్సహించాల్సిన డెయిరీ యాజమాన్యం పాలసేకరణ ధరలను తగ్గించడంతో పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత రెండేళ్లుగా విశాఖ డెయిరీ పాడి రైతులకు బోనస్ ఇవ్వకుండా తీవ్ర దోహం చేసింది.

ప్రభుత్వం నియమించిన కమిటీ వెంటనే జోక్యం చేసుకొని పాడి రైతులకు నష్టం కలగకుండా విశాఖ డెయిరీలో జరుగుతున్న అవినీతిపైన, పాడి రైతులకు తగ్గించిన పాలసేకరణ ధరలను వెంటనే పునరుద్దరించేలా చూడాలని కోరుతున్నామన్నారు.

విశాఖ డ్కెరీ కి విజయనగరం జిల్లా మేరకుముదుదాం మండలం గార్భాం గ్రామంలో ఖాతా నెంబర్ 3000111 - 2 2 0 4 శ్రీ విజయ విశాఖ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ పేరుతో 50 ఎకరాలు భూమి కొన్నారు. ఈ భూమిని ఎకరం 38 లక్షల చొప్పున కొన్నారు. ఈ ప్రాంతంలో ఎకరం భూమి 10 లక్షలు కూడాలేదు. అయినప్పటికీ అంత ఎక్కువ ధరతో కోట్లాది రూపాయలను ఇక్కడ వెచ్చించారు. విజయనగరంలోని వైజాగ్ జిందాల్ దగ్గర 5 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లాలోని పెదపాడు వద్ద కూడా భూములను డ్కెరీ కొనుగోలు చేసినట్లు యాజమాన్యం లెక్కలు చూపుతుంది. డ్కెరీ ఎంప్లాయిస్ కు ఇల్లు నిర్మిస్తామని పేరుతో పెందుర్తి మండలం నరవ గ్రామంలో సర్వే నెంబరు 368, 360 లో 3. 20 ఎకరాలు సెంట్లు భూమిని "విశాఖ డెయిరీ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఎంప్లాయిస్ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్" పేరుతో కొనుగోలు చేశారు. ఈ భూమిలో ఆదారి కుటుంబానికి చెందిన ఇద్దరు కొడుకులు ఒక కూతురుకు 90 సెంట్లు భూమిని ఈ హౌస్ బిల్డింగ్ సొసైటీ వారి దగ్గర నుంచి ఉచితంగా వీరి పేరు న రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఒక్కొక్కరికి 30 సెంట్లు చొప్పున 90 సెంట్లు ను ఆనంద్ కుమార్,ఆదారి సంతోష్ కుమార్, పిల్లా రమాకుమారి అప్పనంగా కొట్టేశారు. మిగిలిన 2 ఎకరాల 30 సెంట్లు డెవలప్మెంట్ కట్టబెట్టి నాసిరకమైన కట్టడాలతో 80 మందికి హౌసింగ్ కట్టించారు. మిగిలిన భూమి హౌసింగ్ నిర్మాణాలు చేసి ఇదే కుటుంబ సభ్యులు అద్దెలకు ఇచ్చి అనుభవిస్తున్నారు. ఈ విషయమై ఐదుగురు సభ్యులు ఇప్పటికే కోర్టుకెక్కి పోరాడుతున్నారు. సెకండ్ ఫేజ్ లో మరో 120 మంది ఎంప్లాయిస్ కు హౌసింగ్ కట్టిస్తామని ఒక్కొక్కరి దగ్గర నుంచి 1,50,000 నుంచి 1,80,000 వరకు వసూలు చేశారు. ఇప్పటికీ లేఔట్లు వేయకుండా ఇల్లు కట్టించకుండా వారికి మొండి చేయి చూపారు.

పాల సొసైటీ సెక్రటరీల ట్రస్టు కు వచ్చే కమిషన్ సుమారు 10 కోట్ల రూపాయల లో రెండు కోట్ల రూపాయల ఇన్ కం టాక్స్ కట్టకపోవడంతో డిపార్ట్మెంట్ నుంచి నోటీసులు తీసుకోవడం జరిగింది. ఈ ఫండ్‌ను గర్భం లోని భూమి కోసం వినియోగిస్తున్నట్లు తీసుకొని ఆదారి ఆనంద్ కుమార్ ఎన్నికల్లో 6 కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. ఇటీవల జరిగిన బోర్డు మీటింగ్‌లో పాల సొసైటీల సెక్రటరీలు ఈ డబ్బు కోసం డిమాండ్ చేసి అడిగినా ఎటువంటి సమాధానం లేదు. అలాగే విజయనగరానికి చెందిన కోలా కోటమయ్య అనే డ్కెరెక్టర్ వాళ్ళ అల్లుడు డ్కెరీ ఎంప్లాయ్ గా ఉంటూనే డ్కెరీ పేరుతో వై జంక్షన్ లో కొన్న 20 ఎకరాల భూముల్లో 20 సెంట్లు భూమిని అప్పనంగా కొట్టేసి ఒక విలాసవంతమైన ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నాడు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో ప్రవేశపెట్టిన ట్రైనింగ్ ప్రోగ్రామ్" దీన్ దయాల్ గ్రామీణ కౌసల్య యోజన" పాడి రైతులకు వారి పిల్లలకు స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో 3 నుంచి 12 నెలల ప్రోగ్రాం లో డెయిరీ స్కూల్ లో మిలీనియం సాఫ్ట్ వేర్ తో ట్కె అప్ అయ్యి వారికి కొట్లాది రూపాయలను అప్పనంగా బదిలీ చేశారు. డెయిరీ "గంగా మిల్క్" పాల ప్యాకెట్ల తయారీకై 4 శాతం సేల్స్ టాక్స్ కట్టాల్సి ఉండగా ఇది ఎగ్గొట్టి 70 నుంచి 80 కోట్లు బకాయి పడితే ఇది ట్రిబ్యునల్ లో కేసు వేయగా అక్కడి నుంచి హైకోర్టులో కేసు కోసం డ్కెరీ నిధులను 35 కోట్ల రూపాయలు కోర్టులో డిపాజిట్ చేశారు. ఈ రకంగా వాస్తవంగా కట్టాల్సిన టాక్స్ కట్టకుండా ఇప్పుడు ఈ కోర్టు కేసు ఓడిపోతే రైతులు సొమ్ము డ్కెరీ నిధులను 100 కోట్ల వరకు టాక్స్ కట్టాల్సి ఉంటుంది. అదేవిధంగా విశాఖ డెయిరీ ఎండిగా ఉన్న సరగడం వెంకటరమణ నేడు 10 లక్షలు జీతంతో మేనేజింగ్ డ్కెరెక్టర్ గా ఉన్నారు. ఈయన విశాఖపట్నంలోని వాల్తేరు క్లబ్ మెంబర్ షిప్ కోసం 25 లక్షల రూపాయలు డ్కెరీ సొమ్మును కట్టారు. విశాఖపట్నంలోనే ఖరీద్కెన ప్రాంతంగా ఉన్న చినగదిలిలో 7.95 ఎకరాలు సర్వే నెంబరు 13.21, 26లలో 500 కోట్ల రూపాయలు విలువచేసే ఈ భూమిని తీసుకుని ప్రభుత్వానికి ఎటువంటి ఒక్క పైసా కట్టకుండా నిర్మాణాలు చేయడంతో పాటు అక్కడ నుంచి వ్యాపార పనులు చేయిస్తున్నారు. ఈ కట్టడాలకు కి జీవీఎంసీ నుంచి అనుమతులు గాని, పన్నులు గాని, ఖాళీ స్థల టాక్స్ గాని కట్టకుండా మేనేజ్ చేసుకుంటూ వస్తున్నారు. ఈ రకంగా ఈ 500 కోట్ల భూములను ఆధారం చేసుకుని మొన్నటి ఎన్నికల్లో జగన్ పార్టీకి 200 కోట్ల రూపాయలు బదలాయించినట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వ భూమి ఏ విధమైన అనుమతులు లేకుండా బదలాయించుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారులు గానీ ప్రభుత్వం గానీ అక్కడ డ్కెరీ కార్యకలాపాల నిర్వహిస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ ప్రాంతంలోనే ఆసుపత్రులు ఉండటంతో పాటు డ్కెరీ ఉత్పత్తుల వల్ల ఏర్పడుతున్న దుర్వాసన, బ్యాక్టీరియా వంటి వాటితో ఇబ్బంది పడుతున్నామని అనేక ఫిర్యాదులు కూడా ప్రభుత్వానికి చేసి ఉన్నారు. ఈ డ్కెరీ డబ్బులను ఆదారి కుటుంబం తన ఇష్టానుసారంగా వాడుకోవడం తోపాటు అమెరికాలో 500 ఎకరాల్లో వేసిన వెంచర్ లో పెట్టుబడులు పెట్టినట్లు , అలాగే షీలా నగర వద్ద పది ఎకరాల లేఅవుట్లు వేసి ప్రభుత్వ అనుమతి లేకుండానే వీటన్నిటిని ముక్కలు ముక్కలు చేసి అమ్ముకున్నారని, పై అంశాలను పరిగణిలోకి తీసుకొని ధర్యాప్తు చేసి పాడి రైతులను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు.